వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే మురళీనాయక్, కలెక్టర్, చైర్మన్

## రైతు వేదికల్లో రైతునేస్తం ప్రారంభం

మహబూబాబాద్/నర్సింహులపేట, మార్చి 6: హైదరాబాద్‌లో బుధవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా స్థానిక రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ అద్వైత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీ నాయక్ తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో రైతునేస్తం కార్యక్రమంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు వ్యవసాయ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, డీఏవో అభిమన్యుడు, ఏడీ ఏ లక్ష్మీనారాయణ, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాజేశ్‌రెడ్డి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఏవో తిరుపతి, కేవీకే శాస్త్రవేత్త కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమానికి ప్రభుత్వ కృషి

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విప్, ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ తర్వాత ఎమ్మెల్యే మాట్లాడారు. వ్యవసాయ అధికారులు ఆధునిక వ్యవసాయంపై రైతులకు సూచనలు చేయాలని తెలిపారు. వీహెచ్‌ఎస్‌వో మార్యన్న, హెచ్‌వో అరుణశ్రీ, ఏడీఏ శోభన్‌బాబు, ఏవోలు కుమార్‌యాదవ్, మంజుఖాన్, మురళీమోహన్, వీరసింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీను, ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ, కరిష్మ, మౌనిక పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిదినాలు పెంచాలి

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్

తొర్రూరు, మార్చి 6: ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్తూరు, కంఠాయపాలెంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పనిదినాలను 100 నుంచి 200 రోజులకు పెంచి, కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. ఎండాకాల అలవెన్స్ కింద మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వేతనాన్ని పెంచాలన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

జలాభిషేకానికి తరలివెళ్తున్న మహిళలు

కేసముద్రం, మార్చి 6: మండలంలోని కల్వలలో బొడ్రాయి వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ప్రదీప్‌శాస్త్రీ, ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం, పుణ్యాహవచనం, మండపారాధన అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ, కట్టమైసమ్మలకు జలాభిషేకం చేశారు. మధ్యాహ్నం లక్ష్మీ గణపతి పూజ, నవగ్రహ పూజ, దుర్గా వాస్తు హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం బోనాలతో మహిళలు వచ్చి బొడ్రాయి దేవత, ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించారు. మాజీ సర్పంచ్‌లు గంట సంజీవరెడ్డి, చింతనూరి వెంకన్న, బొడ్రాయి కమిటీ సభ్యులు పెరుమాండ్ల ఎల్లగౌడ్, పిచ్చయ్య, బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్‌రెడ్డి, మోడెం రవీందర్‌గౌడ్, పులిగిల్ల గుట్టయ్య, శింగంశెట్టి ఏకాంతం ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178. NTW-323021

**CHANGE OF NAME**

I, SYEDA KOUNAIN FATIMA D/o Syed Habeeb Alam Quadri (Father Name), Afshan Ara (Mother Name) etc., Now lately called SYEDA KAUNAIN FATIMA (old Name) D/o Syed Habeeb Alam Quadri, (Father Name) Afshan Ara (Mother Name) Student and R/o H.No. 18-4-12, Urus Chaman Warangal, and solemnly declare.

**WANTED**

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311802-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565


# ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వ దగా

- మాజీ మంత్రి దయాకర్‌రావు
- తొర్రూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

తొర్రూరులో రాస్తారోకో చేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు

తొర్రూరు, మార్చి 6: ఎల్ఆర్ఎస్ పేరుతో ఫీజు వసూలు చేస్తూ రాష్ట్ర ప్రజలపై తీవ్ర ఆర్థికభారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చాక ప్రజలను దగా చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించి, కేవలం రూ.1000తో రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. దీన్ని తప్పు పడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోర్టుకు వెళ్లారని, ఎల్ఆర్ఎస్‌కు ఎవరూ డబ్బులు కట్టొద్దని ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాడు పిలుపునిచ్చారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చాక భూములను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని, నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని ఉత్తమ్ అన్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆరోపణలు చేసిన కాంగ్రెస్ తమ పథకాలనే సర్కారు కొనసాగిస్తున్నదని, ఇందుకు ఎల్ఆర్ఎస్ ఉదాహరణ అని తెలిపారు. పేదల నుంచి సొమ్ము దోచుకుంటున్నారని మంత్రి సీతక్క నాడు అన్నారని, ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూళ్లపై వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు ఉచితంగా చేయాలని, ఇప్పుడు ప్రజల నుంచి రూ.20వేల కోట్లు వసూలు చేయడానికి సిద్ధపడ్డారని, దీని వల్ల 25లక్షలకు పైగా కుటుంబాలపై భారం పడనుందని తెలిపారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారని, ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని వి మర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉచితం గా చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ఏ శ్రీనివాసరావు, కే శ్రీనివాస్, కాలునాయక్, నర్స య్య, కర్నె నాగరాజు, లేగల వెంకట్‌రెడ్డి, వెంకన్న, వినయ్, రమేశ్, లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

## పత్తిపాక రోడ్డును వేగంగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మార్చి 6: మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక నెహ్రూసెంటర్ నుంచి పత్తిపాక, మంగల్‌కాలనీ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పత్తిపాక రోడ్డు మరమ్మతులు, విస్తరణ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో కొన్ని నెలలుగా విస్తరణ పనులతో పత్తిపాక రోడ్డులో వ్యాపారులు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాంట్రాక్టర్లు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ డీఈ ఉపేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపీరత్నం, గంగాధర్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ శివారులోని ఏటిగడ్డ తండా వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్డును మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ యాదవ్‌తో కలిసి చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఫిల్టర్ బెడ్డులో నీటి శుద్ధీకరణ కేంద్రంతో ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని చైర్మన్ అన్నారు. డీఈ ఉపేందర్, ఏఈ సురేశ్ పాల్గొన్నారు.

### వానరానికి అంత్యక్రియలు

అంత్యక్రియలు చేస్తున్న సంపత్

గూడూరు, మార్చి 6: కరెంట్ షాక్‌తో మృతిచెందిన వానరానికి ఓ యువకుడు అంత్యక్రియలు చేశాడు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో ఇనుప కరెంట్ స్తంభాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఓ కోతి కరెంట్ స్తంభానికి తాకగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. గమనించిన బీ సంపత్ దహన సంస్కారాలు నిర్వహించాడు.

### నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్, మార్చి 6: తాగునీటి ఎద్దడి లేకుండా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్ ఎండీ ఫరీద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బీఆర్ఎస్ హయాంలో పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా పాలేరు రిజర్వాయర్ నుంచి మంచినీటిని అందించినట్లు గుర్తుజేశారు. ఇప్పుడు కూడా ప్రస్తుత ఎమ్మెల్యే తాగు నీటిని పట్టణానికి తీసుకొచ్చేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దంతాలపల్లి, మార్చి 6: మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ పాపిరెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని దంతాలపల్లి, తూర్పుతండా, రామవరం, బొడ్లాడ, మాటేడు, పోలేపల్లి గ్రామాలకు సబ్‌స్టేషన్ మరమ్మతులు చేయనున్నట్లు పేర్కొన్నారు.కాగా, గురువారం సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

### ప్రజా పాలన దరఖాస్తులో తప్పలను సవరించుకోవాలి

డోర్నకల్, మార్చి 6: ప్రజాపాలన దరఖాస్తుల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు సంబంధించి ఏవైనా తప్పులుంటే మున్సిపల్ కార్యాలయంలో సవరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సరిచేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఎలక్ట్రిసిటీ బిల్, గ్యాస్ బుక్ తీసుకొనిరావాలన్నారు.

### నీటి వనరుల అభివృద్ధిపై ఎమ్మెల్యేకు వినతి

బయ్యారం, మార్చి 6: మండలంలోని నీటి వనరుల అభివృద్ధి చేపట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను స్వగ్రామంలో పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. బయ్యారం–గార్ల మండలాలకు నీరందించే బయ్యారం పెద్ద చెరువు అలుగు నాలుగు ఫీట్ల ఎత్తు పెంచి పూడిక తీయాలని, తులారం ప్రాజెక్టు కాలువల మరమ్మతులు చేపట్టాలని కోరారు. జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పోడు పట్టాలు వచ్చిన రైతుల భూముల్లోకి కరెంట్ లైన్లు శాంక్షన్ అయ్యేలా చూడాలని, ఏజెన్సీలో గిరిజనేతర రైతులు, రైతుబంధు, రైతుబీమా వర్తించేలా చూడాలని కోరారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రైతులు వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.

### దాడి కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

నర్సింహులపేట, మార్చి 6 : దాడి కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు బుధవారం తీర్పునిచ్చారు. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వస్రంతండా పంచాయతీ పరిధి లునావత్ సూర్య, గంగమ్మపై, అదే తండాకు చెందిన లునావత్ రాసేంట్, బుజ్జి 2018లో దాడి చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ తర్వాత కోర్టుకు తరలించారు. ఈ మేరకు రాసేంట్, బుజ్జిలకు తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ. వెయ్యి జరిమానా విధించినట్లు తెలిపారు.

### ఎరుకులకు ఎంపీ టికెట్ కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 6: మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎరుకుల కులస్తులకు కేటాయించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురపు సాంబయ్య కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ వద్ద వేడుకున్నారు. తమ ఎరుకల జాతి ఏళ్లుగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించాలన్నారు. నాయకులు వీరస్వామి, వెంకన్న, మల్లేశ్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎంపీ కవిత

నెత్తిన బోనంతో వెళ్తున్న ఎంపీ కవిత

ఇనుగుర్తి, మార్చి 6: మండలంలోని చిన్ననాగారంలో ఏటా శివరాత్రికి ముందు నిర్వహించే ముత్యాలమ్మ తల్లి బోనాలకు మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరయ్యారు. అమ్మవారికి బోనం సమర్పించి, సారే పెట్టి మొక్కులు చెల్లించారు. అంతకుముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బోంపెల్లి వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, జిల్లా నాయకుడు భూక్య బాలాజీనాయక్, మాజీ తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ కే విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

**యూత్ నాయకుల శుభాకాంక్షలు**

బయ్యారం: ఎంపీ మాలోత్ కవితను మరోసారి మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం క్యాంపు కార్యాలయంలో బయ్యారం, ఇస్లాపురం యూత్ నాయకులు బండమీద సంపత్ ఆధ్వర్యంలో బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. రేఖ యాకయ్య, నీలారపు సంపత్, మండ నవీన్, మందుల గణేశ్, కసరబోయిన సతీష్, కీర్తి ఉదయ్, కాకి విజయ్, గండేలా అర్జున్, కొండ్ర ఐలయ్య, కొంగ నవీన్, రమేశ్, ప్రశాంత్, వంశీ, సాయి ఉన్నారు.

### అనాథలందరూ ప్రభుత్వ బిడ్డలే..

గార్ల మార్చి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తల్లిదండ్రులు లేని వారి సంరక్షణ బాధ్యత తీసుకొని అనేక పథకాలు చేపట్టాయని చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పీ అశోక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అమ్మాయిలు 18 ఏండ్లు, అబ్బాయిలు 21 ఏండ్లకు వివాహం చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీడీవో మంగయ్య అధ్యక్షత వహించగా, ఎంపీవో రజని పాల్గొన్నారు.

### విద్యార్థులు ఇష్టంతో చదవాలి

డోర్నకల్, మార్చి 6: విద్యార్థులు ఇష్టంతో చదివితే పరీక్షల్లో విజయం సాధించవచ్చని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ డేవిడ్, సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం డోర్నకల్ కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ ఎస్కే మున్నీ అధ్యక్షతన, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రేరణ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు మూడు నెలల ప్రేరణ కార్యక్రమంలో అలవాట్లు, ప్రవర్తనతో సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలని, ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, కస్తూర్బా విద్యాలయ ఉపాధ్యాయులు అక్షా, శ్రీదేవి, స్వాతి, జ్యోతి, కవిత, లక్ష్మి, రవళి పాల్గొన్నారు.

### యాదవ సంఘం మండలాధ్యక్షుడిగా మహేశ్

గార్ల, మార్చి 6: మండల యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా చెవ్వ మహేశ్‌యాదవ్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి గోళ్ల గణేశ్‌యాదవ్ తెలిపారు. వర్తక సంఘం భవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ మాట్లాడుతూ ఐకమత్యంతోనే యాదవులు జాతి ఉనికి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బాబురావు, మానుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి రవియాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు రామయ్య, లిగయ్య, మోహన్‌యాదవ్, వినయ్ పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న సీఈవో, సిబ్బంది

### సొసైటీ అభివృద్ధే ఎజెండా

నెల్లికుదురు, మార్చి 6: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అభివృద్ధే తన ఎజెండా అని నెల్లికుదురు సొసైటీ చైర్మన్ కాసల లక్ష్మీచంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై కొందరు డైరెక్టర్లు గత నెల 27న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, సరైన సంఖ్యలో హాజరు కాకపోవడంతో తీర్మానం వీగిపోయింది. దీంతో బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం వైస్ చెర్మన్ గుగులోత్ టాన్‌సింగ్, డైరెక్టర్లు పోతుగంటి శ్రీనివాస్, సలుగు శ్రీనివాస్‌తో కలిసి సొసైటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు డైరెక్టర్లు తనపై అవిశ్వాస తీర్మానం పెట్టి భంగపడ్డారని తెలిపారు. తాను సొసైటీ చైర్మన్‌గా పదకొండేళ్లుగా రైతులకు రుణాలు ఇస్తూ సొసైటీని ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నంబర్ వన్ స్థానంలో నిలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్‌సీ ప్రోగాం ద్వారా షాపింగ్ మాల్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ సిబ్బంది, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, పులి రామచంద్రు, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం అశోక్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సొసైటీ సీఈవో బందారపు యాదగిరి, నాగరాజు, సిబ్బంది, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, బిక్కు పాల్గొన్నారు.

## వధూవరులకు ఎంపీ, మాజీ మంత్రి ఆశీర్వాదం

వధువరులను ఆశీర్వదిస్తున్న ఎంపీ, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

నెల్లికుదురు, మార్చి 6: నెల్లికుదురు జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకలు బుధవారం ఆలేరులో ఘనంగా జరగ్గా ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జడ్పీ చైర్మన్ బిందుతోపాటు పలువురు పాల్గొన్నారు. నూతన వధూవరులు మేకపోతుల తరుణ్‌రెడ్డి, హర్షితను ఆశీర్వదించారు. ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, నాయకులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, నల్లాని నవీన్‌రావు, ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

అల్పాహార కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

### సమాజ సేవే లయన్స్ ధ్యేయం

పెద్దవంగర, మార్చి 6 : సమాజ సేవే లయన్స్ క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎడవెల్లి మధుసూదన్‌రెడ్డి, మంజులరెడ్డి దంపతుల సహకారంతో ఉచిత అల్పాహారం కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ సమాజహితం కోసం లయన్స్ క్లబ్ స్వచ్ఛందంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు మల్లికార్జునచారి, రవి, రేణుక, సతీశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రదీప్‌రెడ్డి

ప్రదీప్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, మార్చి 6 : బీఆర్ఎస్ తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డిని నియమిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం ఉత్తర్వులు అందజేశారు. తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చేలా కృషి చేయాలన్నారు.

### 11న వేలం పాటలు

నర్సింహులపేట, మార్చి 6: ఈ నెల11న మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం వేలం పాటలు 2024–25 సంవత్సరానికి గాను నిర్వహించనున్నట్లు ఈవో వేణుగోపాల్ బుధవారం తెలిపారు. తలనీలాలు, కొబ్బరి కాయలు, పూజ సామగ్రి అమ్ముకునే వేలం పాటల్లో రూ.లక్ష చొప్పున చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు

### సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ఉద్యమించాలి

పెద్దవంగర, మార్చి 6 : ఉపాధ్యాయ సమస్యలపై సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు సోమారపు ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఈనెల 10న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సులను విజయవంతం చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీశ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే మహిళా సమానత్వాన్ని నాడే చాటారని తెలిపారు. టీపీటీఎఫ్ మండల నాయకులు సురేశ్, వెంకటేశ్వర్లు, మురళి, శ్రీనివాస్, ప్రకాశ్, నాగమణి, వెంకటేశం, ఉపాధ్యాయులు వెంకయ్య, అజయ్, యాకుబ్‌రెడ్డి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

**కరపత్రాల ఆవిష్కరణ**

కురవి: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మార్చి 10వ తేదీన జరిగే సావిత్రిబా యి పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సును విజయవంతం చేయాలని కురవి జడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం వహీద్, టీపీటీఎఫ్ మండలం ప్రధాన కార్యదర్శి దైద వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు వెంపటి విజయ్‌రాజ్ కోరారు. ఈ మేరకు కరపత్రాలను ఆవిష్కరించారు. ముత్యాల శ్రీధర్, వెంకన్న, ప్రభాకర్ నరసింహాచారి, లక్ష్మయ్య, రవీందర్, కుమారస్వామి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

### ఆలయానికి రూ.లక్షా పది వేల విరాళం

విరాళం అందజేస్తున్న నరేశ్

గార్ల, మార్చి 6: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి పుల్లఖండం చిన్న రాజయ్య కుమారుడు పుల్లఖండం నరేశ్, శ్వేత దంపతులు సాయిబాబా ఆలయ అభివృద్ధికి రూ.1,10,116 ఆలయ ధర్మకర్త పుల్లఖండం సుదర్శన్‌రావుకు బుధవారం అందజేశారు. వర్తక ప్రముఖులు పుల్లఖండం రమేశ్‌బాబు, అత్తులూరి సత్యం, కమల్‌అగర్వాల్, బంటు, పుల్లఖండం వేణుగోపాల్, సతీశ్ కుమార్, పాడు రంగారావు, రాంబాబు పుల్లఖండం శ్రీనువాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి

### కాంగ్రెస్‌లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ చేరిక

తొర్రూరు, మార్చి 6: తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి తొర్రూరు పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇద్దరు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, బిజ్జాల మాధవి అనిల్ కాంగ్రెస్‌లో చేరారు.

### వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

తొర్రూరు, మార్చి 6 : మున్సిపాలిటీ కార్మికులకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌కు కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ 12 నెలల వేతన బకాయిలను 93 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాల్లో పీఎఫ్ కట్ చేసినప్పటికీ కార్మికుల పేర జమ చేయడంలేదని, ఈఎస్ఐ కార్డు లేక కార్మికులు ప్రైవేట్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటూ అప్పులపాలవుతున్నారని తెలిపారు. అధ్యక్షుడు ప్రసాద్, కోశాధికారి అరవపల్లి వెంకన్న, యాకయ్య, నవీన్, భిక్షపతి, మహేశ్, రామస్వామి, చంద్రయ్య, నర్సమ్మ పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

### గార్ల–2 ఎంపీటీసీ భర్త మృతి

గార్ల, మార్చి 6: మండల కేంద్రంలో గార్ల–2 ఎంపీటీసీ పసుపులేటి సుజాత భర్త పసుపులేటి రామారావు(50) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఆయన మృతిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీపీ బట్టు నాగరాజు, ఎంపీటీసీలు వెంకట్ లాల్, రాజకుమారి మన్నెపల్లి సుగుణ దేవి, ఎంపీడీవో మంగమ్మ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.